# చొక్కాగుడ్డకోసం

గంటేడ గౌరునాయుడు

"శ్శా రా పిరంగీ యింకా బక్కలిప్పనేదేట్రా, యిప్పుడే అంబల్లే లయ్యింది. వూరవతల సిరిసిని సెట్టుకింద బక్కలుని లేసినాం బేగి రారా......"

పరుగు పరుగున వచ్చి కేక వేసేడు రంగోపతిగాడు వాడి పేరు క్రిష్ణ. రంగోపతి పాటకు డాన్సు బాగా చేస్తాడు వాడు.

పిరంగి ఇంటిముందున్న మునగ చెట్టును కావలించుకుని వెక్కిళ్ళు పెడుతూ ఏడుస్తున్నాడు. వాడి ఒంటిమీద నిక్కరు దిగ జారుతోంది. అదీ పూర్తిగా చిరిగి.... వున్నా లేనట్టే వుంది.

"ఒరే బావ్ యీ పెద్ద మొగాడికి నిక్కరు సిరిగి పోయి ఒళ్ళంత బైలై పోతం దట్రా... యే ఆడదాయ్నైనా ఎదురు పడతాదని సిగ్గు పడిపోతండు. నా ఎడమ కాలి సిలకవేనంత నేదు, యీడ్ని ఆడోలు సూత్తారట. యీడి కోసమే ఆ నాయుడీది ఆడోలు పరిగెట్టి పారొత్తంగ్రదు పరసలు గట్టి" ఛత్... నంజికొడకా... యెల్రా బేగి... యిక్కడే అంబల్లెలైతే యింకెప్పడి ప్పతావురా బక్కలు... ఎల్లెల్లు."

గడపలో మంచానికి పాత నులక అల్లుతున్న ఆదియ్యి పిరంగిని కసిరేడు. పిరంగి మాత్రం చెట్టును వదలకుండా అలాగే గుణుస్తూ... ఏడుపు రాగాలు తీస్తూ నిలబడ్డాడు.


'బేగిరారా' అని కేకవేసి మోటార్ బైక్ కిక్కిచ్చినట్టు నేలను తన్ని చేతినున్న కర్రముక్కను హేండిల్‌లా పట్టుకొని "గుర్... ర్... ర్ మని నోటితో శబ్దం చేస్తూ అక్కడినుండి పరుగు తీసేడు రంగోపతి.

ఫిరంగికి పదేళ్ళుంటాయి. సన్నగా నల్లగా వుంటాడు. కళ్ళుమాత్రం చురుగ్గా మిలమిలా మెరుస్తూంటాయి." నీరెండలో అంకుడు పువ్వుల్లాగా. బలే హుషారుగా వుంటాడు. వాడి ఒంటి మీద చొక్కావుండగా ఎప్పుడూ... ఎవరూ చూసివుండరు. పిరంగి అసలు పేరు వెంకటి. సన్నగా నల్లగా వుంటాడు. సన్నగా వున్నా మాట్లాడితే మూడు వీధులు దాటి వినిపిస్తుంది. అందుకే ఎవరో సరదాగా 'ఫిరంగీ'... అని పిలిస్తే అదే వాడి పేరై అసలు పేరు మరుగున పడిపోయింది. ఫిరంగి పది పదిహేను ఆవులు కూలికి మేపుతుంటాడు.

"ఒరే సెప్తే నీక్కాదేటి.... ములగ సెట్టుకి బంటిపురుగు నాగ అంటుకోని వుండి పోనావ్. సూసినావా యీదిల ఒక్క బక్కల గుంటడున్నాడ్రా? నిక్కర్నే పోతే యేట్రా నీది కనబడి పోద్ది? వుప్రెదం ముంచుకొత్తాది? మాకు మా పెళ్ళయ్యేం దాకా గోసి కట్టడం తెలీదు. ఇప్పుడు గుంటలా ఓర్నాయిన.... యెల్రా బేగి" మరోసారి కసిరేడు 'ఫిరంగి'ని తండ్రి ఆదియ్య

అయినా పిరంగి కదల్లేదు. "యీడి కిలక్కాదురా వుండుండు సెప్తాను" అంటూ చేస్తున్న పనాపి ప్రక్కనున్న కర్రతీసి లేపబోయాడు.

"ఆ... ఆ... గుంటడికి గుడ్డముక్క తియ్యాలని వుండదుగానీ అడిగితే తన్నడానికి తయారైపోతన్నావు. ఆడు బక్కలు కాసిన కూలి డబ్బులు బుగతల దగ్గిట ముందల-ముందల వసూలు సేస్సి సారా కొట్టు సాట్టోడి యెదాన కొట్టేసినావుగావా; కూలి కెల్తావన్న మాటేగానీ ఇంటికొక పైసిత్తావా పరికిత్తావా? ఎంపకల నెగిత్తే తటికాలెల్ల య్యటేసీలకే, పొద్దుపోతే సాట్టోడి సారా సుక్కలకే... పోస్సి ఇల్లు జలగడికగీసినావు గదా; ఎప్పుడు నాసేతల పైసా పెట్నావు సెప్మీ? జలమ్మొత్తగానే సరా..."



బుగతోరి సాలతుడిచి వస్తూ పారమ్మ చీపురు, తట్ట, గడపలో పెట్టి కొడుకు దగ్గరకెళ్ళింది.

"ఏటే పేల్తన్నావు నీయమ్మ..." అంటూ లేచి నాలుక అడ్డంగా కరిచి పారమ్మ జుట్టందుకున్నాడు ఆదియ్య.

"నీవి నీకు యివ్వప్పోడం వల్లే నువ్వలగ పేల్తన్నావే... బీపి సిమసిమ లాడతంది గావాల... ఆయింత తీర్సిత్తేగానీ...." అంటూ మెడలు వంచి పారమ్మ వీపుమీద రెండు గుద్దులు గుద్దేడు. వీధిలో నలుగురూ వింటుండగా పెళ్ళాం తననలా మాట్లాడ్డంతో చిన్నతనమనిపించిందేమో మరి, చిర్రెత్తు కొచ్చింది వాడికి.

"ఓలమ్మో... ఓర్నాయినో సంపెత్తన్నాడమ్మో... సంపెత్తండు గండడు దుక్కనాగ. పెల్లం కూలికెల్లి తెచ్చి ఒండేసి పోసిత్తే బుక్కేసి, బలిసిపోయి తన్నడానికి తయారై పోతండు... సిగ్గా-నజ్జా"

గట్టిగా అరుస్తూ యేడుస్తూ తిట్లందుకుంది పారమ్మ. ఆదియ్య రెచ్చిపోయి మరోరెండు గుద్దేడు. పిరంగి తండ్రి గావంచా పట్టుకుని వెనక్కి లాగి తల్లికి తోడుగా నిలబడినందుకు వాడికి రెండయ్యేయి. వీధిలోని అందరూ వచ్చి చేరేరు ఆదయ్యను తిట్టేరు.

"పొన్రా... ఆదిగే... నీకేటి పట్టుకుందిరా. తెల్లారకముందు ఆడ కూతుర్నలగ బాదెత్తన్నావు? నువ్వు మొగోడివే యిప్పుడెవులు కాదన్నారు? సాల్లే పల్లకో.......? పొనమ్మీ ఆడితోటి నీకేటి కొత్తా... ఆడు కొట్టే తరవాత మాట్లాడతాడు... నీకు తెల్దా? ఎల్లు-ఎల్లి నీపన్జూసుకో...."

ఎదురింటి ముసిలోడు యిద్దర్నీ కసిరి విడదీసేడు.

"ఇప్పుడ్నానేటన్నాను, పిక్కురోడు, మొలమీద గుడ్డ నేదనేడుతున్నాడు... పెడ్డీ ముక్క కుట్టించడాకి గతినేక పోయిందన్నాను. ఒక్కగానొక్క పిక్కురోడికి అచ్చటా ముచ్చటా సూడనేక పోతన్నామన్నాను. అదీ నాతప్పు. అంతకంట

నానేటి పెద్ద కానిపని సేసినేదు... నా నేటి కోకలు కొనమంతన్నానా, రైకలు కుట్టించి మంతన్నానా, నా కంతపాటి అదృష్టమా." మాసిన చిరుగుల పయ్యాడ కొంగుతో ముక్కెగజీదింది పారమ్మ.

"యేటీ... నువ్వు నాయుడి పెళ్ళా న్నను కుంతన్నావా- పెసిరెంటు వుంచు కున్న దాన్నను కుంతన్నావా, రైకలు కోకలు కుప్పలుబడిపోడాకి. పట్రాయే మీయమ్మన డిగి. దాసిందిగావాల కట్టలు. కోకలేటి సీదేవి గొన్లే కొంతాను... నీయమ్మ రైకలు కావాలే నీకు రైకలు."

"ఆ.... ఆ.... తెత్తాను... తేనా... పెళ్లికి పెట్టీసినావు మరి మెడనిండ పీక తిరగని బంగారము" యింకా యేదో అనబో తున్న పారమ్మను కసిరేడు ముసిలోడు.... కసిరి "ఒరే ఆదియ్యా నువ్వునోరు మూసు కోని అవతలకెల్లిమీ" అని బలవంతంగా ఆదియ్యను వీధిలోకి నెట్టేడు.

పారమ్మ ఇంట్లోకి వెళ్ళి ఓపాత చీర తెచ్చి చిరుగులు పడ్డ మేర చించి బాగున్న మిగతా చీర ముక్కని మడతపెట్టి 'ఒరే బావూ వెంకటీ రమ్మిరా, అని పిలిచింది. దగ్గర కొచ్చిన కొడుకును తలనిమిరి, చినిగిన నిక్కరు విప్పి రెండు పొరలుగా మడత పెట్టిన ఆ చీర ముక్కను వాడి మొలకు చుట్టింది.'

"ఒరే బావూ యిపాల నీకు మంచి నిక్కరు ముక్క బుష్కోటు సుడ్డ కొంతాన్నే. తొడుము పాపారావు బట్టల మూట రానీ. యీ వేల్టికి యిద యిది కట్టుకోనెల్లు... మా నాయినే." అని ముద్దుచేసి వాడికి నచ్చజెప్పి, తపేశాలో గెంజిపోసి, చేతికి కర్రయిచ్చి, తొందరగా వెళ్ళమంది.

"ఇది ముసిలోడా మీ యల్లుడి తిత్తవ. యీ నిక్కరి ముందటేడు సంకరమానం పండుక్కి సిన్నప్పగారి సోములమ్మ నాయ రాలు బరాత మిచ్చింది. యిప్పుడిదాక తొడుక్కున్నాడు. యిద యీకోకా ఆ బుగతమ్మే యిచ్చింది. దరమ తల్లి."

ముసిలోడి ముందు తనగోడు వెళ్ళ బోసుకుంది పారమ్మ.

పిరంగి అమ్మ చుట్టిన చీరముక్కను సిగ్గుగా చూసుకుంటూ వుగ్గాం కట్టిన గెంజి తపేశాతో పశువులున్న వేపు పరుగెత్తేడు.

* * *

మెరక మీద పశువులు ఆత్రంగా మేస్తు న్నాయి. మోతుబరి నాయుళ్ళ ఆడోళ్ళ నవ్వుల్లాగా కనుచూపు మేరా పచ్చని పంట

దశాబ్దాలు గడిచే కొద్దీ రాజకీయ, వైజ్ఞానిక, సామాజిక రంగాలన్నింటి పరి వర్తనలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ఈ మార్పు లన్నీ మనిషి జీవనగతిపై ఆలోచనారీ తిపై ప్రభావం చూపిస్తూనే ఉంటాయి.

సమాజంలో, మానవ జీవితంలో వచ్చిన మార్పులే రచయితల భావస రళిని, ఆలోచనా శక్తిని ప్రభావితం చేస్తాయి. తత్ఫలితంగా రచయిత ఎన్నుకొనే ఇతివృత్తం మారుతుంది. సమస్యల స్వరూపం మారుతుంది. రచనా సంవిధానం మారుతుంది. ఏది మారినా మౌలికమైన సాహిత్యపు విలు వలు, జీవితపు విలువలు మారవు. మారని ఈ విలువలున్న కథైనా, నవ లైనా మరే ఇతర రచనైనా అది ఈతరం రచయిత రచించినదైనా గానీ సాహిత్యాభిమానుల ఆదరణను చూర గొంటుంది. కాలాతీతమైన విలువల్ని ఆవిష్కరిస్తుంది. అందులో సందేహం లేదు. ఈ విలువల్ని ఎత్తిచూపే ప్రయత్నంలో భాగంగా ఈనాటి కథ కుల విలువైన రచనల్ని ఆహ్వానం మీకు అందిస్తోంది.

పొలాలూ, ఏపుగా పెరిగిన జనప చేలూ, మెరక మీద పశువులు చెదురు మదురుగా మేస్తూ ఒక్కో ఆవు సందు దొరికితే జనప చేలెకో, వరి మడిలోనికో, పరుగు తియ్యా లని చూస్తున్నాయి. వాటికా అవకాశం యివ్వకుండా కుర్రాళ్ళు 'సిరతాబిళ్ళ' ఆట ఆడుకుంటునే కాపలా కాస్తున్నారు.

పిరంగి మాత్రం ఆటాడకుండా పొలం గట్టుమీద కూర్చుని ఆలోచనల్లోకి జారి పోయేడు. ఒక జత బట్టలు, నిక్కరు, బుష్కోటు కొత్తవి కొనుకోవాల యిదీ వాడి ఆలోచన. బట్టలు కొనాలంటే డబ్బులు కావాలి.... మరి డబ్బులు ఎలా వస్తాయి? యిదే ఆలోచన. అలా దీర్ఘాలో చనలో మునిగిపోయిన పిరంగి హఠాత్తుగా వీపుమీద దబ్బుమన్న శబ్దంతో దరువు పడటంతో వులిక్కి పడిచూసేడు.

ఎదురుగా పొలంగల రైతు సన్యాసి నాయుడు.

"ఎందిరా కునుకు తన్నావేట్రా బక్కలు పొలానొదిలేసి. బొడ్డూడని గుంటడూ బక్కలు కాసేడాకి తయారై పోడమే. అందరికీ సంపాదించియ్యాలని తాపత్రయ్యమే..... అందుకేరా కరువిలగ పెట్టేసింది. సేలు నున్నగ పాడు పేసె త్తండ్రుగదా. కొడుడు మంతే దెబ్బకి పోలరు. పెసే... యీ మెరక దున్నేసి నూలో..... వులవలో జల్లిత్తేగాని నాబం నేదు. నేపోతే యి బక్కల 'రక్కు' పోదు."

ఇంకా యేదోదో అంటూనే వున్నాడు సన్యాసినాయుడు.

పిరంగి పరుగెత్తుకెళ్ళి చేలో పడ్డ ఆవుల్ని తోలుకొచ్చాడు మెరకమీదికి.

రైతు ఆకాశం వేపు చూసేడు.

'ఒక్కవానపడితే బాగున్ను' అనుకు న్నాడు.

'ఔను. వానొత్తే బాగున్ను' అనుకు న్నారు బక్కల గుంటలు.

మొక్కా ..... మోడూ..... చేలూ .... మళ్ళూ .... ?అనుకున్నాయి వానొస్తే బాగుణ్ణని.

"వానొస్తే జనుపులు తీసెత్తారు. యిసరాయుంగ మేపుకోవచ్చు బక్కలు'. యిదీ బక్కల గుంటల సరదా.

'ఒక్క వాన పడితేసేన. ఇంజను పెట్టక్కర్లేదు యేం మిగిలినా మిగిలిందే' యిదీ రైతు ఆలోచన. అమాసపట్టుందిగదా వానరాదా' అనుకున్నాడు.

పిరంగి పరిశీలనగా చూసేడు ఆకాశం వేపూ ఎగురుతున్న తూనీగల వేపూ చూసి అన్నాడు.

"ఒరే రంగోపతీ యీ పొద్దు యెంతే లకైనా వానొత్తాదిరా.

రంగోపతి పైకి చూసేడు. చూసి పెదివి విరిచేడు.

"యీ మేగాన్ని ఎపుడు నమ్మినాడు. ఉహూ.... వానరాదు".

అలా అనడంలో వానొస్తే ఎంత బాగున్ను' అన్న భావన.

పిరంగి మాటే నెగ్గింది.

ఉత్తరాన చేటంత మబ్బు చెదరంత య్యింది.


పొద్దుపోయేసరికి ఆకాశమంతా నిండి పోయింది.

చినుకు రాలింది. చినుకు చినుకు వానయ్యింది.

ఆ రాత్రి బాగా వానకురిసింది.

"సినుకు పడాలంతే సిటం పట్టదు.. వానదేముడు సల్లగ సూడాలగానీ. మెన్నిం జిన్న నీరైతే సినుకుల పాటి అవుతాది' అన్నాడు రైతులు.

"పూరు పండితే పూకకర్దు" సంబరప డ్డారు రైతుకూలీలు



వందలాది జనంగల దర్బారు సీనులో ఒక సారి వేదాంతం రాఘవయ్యగారు (అనార్కలి షూటింగ్‌లో) ఒకచిన్న నటుడికి అక్కడి కక్కడ ఒక ముఖ్యమైన డైలాగు ఇచ్చి చెప్పమన్నారు. అంతమంచి అవకాశం వచ్చిందన్న ఆనందంలో ఆ అభాగ్యుడు కంగారు పడిపోయి ఒకటికి మరొకటివాడి అంత పెద్దసీనుని అధ్వాన్నం చేస్తున్నాడు. దానితో వేదాంతగారు విసిగిపోయి "ఏమయ్యా! అసలు నీవెప్పుడయినా కెమెరా ముందు నిలబడ్డావా?" అని అరిచాడు. దానితో ఆనటుడు బెదిరిపోయి "చిన్నపుడు డొక్కలో పోటువస్తే ఎక్స్‌రే ఫోటోకోసం నిలబడ్డాను బాబయ్యా" అన్నాడు. **-మేడి శెట్టి**

పరి చేలు తడి తగిలి నిగనిగలాడేయి. నెలలు గడిచిన కొత్త పెళ్ళి కూతుళ్లలా పొందిగ్గా ఒద్దికగా వున్నాయి. నిలువెత్తు పెరిగిన జనపచేలు నిండుగా నవ్వుతున్నాయి. గాదుల్లో ధాన్యం తరగని మోతుబరి రైతుల్లా నిటారుగా నిలబడ్డాయి.

రైతులు సందడిగా వున్నారు.

కూలీల ముఖాలు కళకళలాడేయి.

జనుపుల తీతల్లో నిమగ్నమైపోయేరు జనం.

పిరంగీ వాడి నేస్తాలు రోజూ కంటే ముందే పశువుల్ని మేతకు తోలుకుని వెళ్ళేరు.

జనపగుడ్డిమీద సందడిగా వుంది. కబుర్లు చెప్పకుంటూ, కథలు చెప్పకుంటూ వాళ్ళ మీదా వీళ్ళమీదా పూసులేసుకుంటూ యిద్దరేసి జట్టుగా జనువులు పట్టి లాగుతున్నారు. వర్షానికి బాగా నానిన నేలలోంచి మెత్తగా వూడి వస్తున్నాయి జనువులు. జనప ఆకులు మేస్తూ హుషారుగా గంతులేస్తున్నాయి పశువులు. జనుపుల తీతలోళ్ళు తెచ్చుకున్న గెంజితపేళాల మీద ఎగురుతూ కాకులు అరుస్తున్నాయి. ఎండలో మెరుస్తూ ఆడుతున్నట్టు ఎగురుతున్నాయి తూనీగలు.

పచ్చి జనపకర్ర నార, సగానికి తీసి నారతీసిన మేర కర్ర విరిచి కొరడా అల్లుతున్న పిరంగి వున్నట్టుండి రంగోపతిని పిలిచేడు. ఎవరికో జనువులు తీయడంలో సాయపడుతున్న రంగోపతి వచ్చేడు.

"ఒరే మనం నేకి జనువులు తీసి వూరేద్దామా" ప్రతిపాదించేడు పిరంగి.

"మనిద్దరిమేనా ... " సందేహించేడు రంగోపతి.

"బొడ్డుగాడు, సిమాలుగాడు, బంటెడు, నువ్వు,నాను, ఐదుగురుము సాల మేటి, అలాగైతే దీపాలామాసకి బట్టలు పటాసకాయులు ... ఒవ్వో ....." యేమంటావన్నట్టు చూసెడు పిరంగి రంగోపతి కళ్ళలోకి. వాడు 'బాగుందిరా' అన్నట్టు తలూపేడు. ఇద్దరూ మిగతా ముగ్గురు జట్టుగాళ్ళకి చెప్పేరు. అందరూ కూడ బలుక్కున్నారు. పశువులు మేపుకుంటూనే 'నేకి జనువులు' లాగడం, మొదలెట్టేరు. ఇద్దరిద్దరు కల్సి జనువులు లాగుతుంటే తీసిన జనువుల్ని ఒకడు కట్టలు కట్టేరు.

పెద్ద జనువులు తీసేయగా మిగిలిన చిన్న జనువులు పశువుల కుర్రాళ్ళలాగే సరైన పోషణ లేక సన్నగా పొట్టిగా గిడసబారి వెలివేయ బడ్డట్టున్నాయి. అప్యాయంగా లాగుతున్న ఆ కుర్రాళ్ళ చేతుల్లో ఆనందంగా ఒదిగి పోతున్నట్టున్నాయి.

అలా వారం రోజులు సాగింది వారి జనువుల తీత. మొదటి రెండు రోజులూ నేల మెత్తగా వుండి సులభంగా వూడి వచ్చేయి జనువులు. క్రమంగా నేల గట్టి పడటంతో జనువులు లాగడం కష్టమై చేతులు బొబ్బలెక్కాయి.

పైన ఎండ మండిపోతోంది.

ఎండను ఖాతరు చేయక పోయినా బొబ్బలెక్కిన చేతుల మంటకు వాళ్ళ కళ్ళల్లో నీళ్ళు తిరిగేయి. అంబలి తినడానికి కూడ చేతులు సహకరించక ఏడుపొచ్చేది వాళ్ళకు. అయినా వాళ్ళు తీసిన జనప కట్టలు చూసి కష్టాల్ని మరిచిపోయేరు.

"ఒరే మనకీ కట్టలు సాల్నే.." రంగోపతి బొబ్బలెక్కిన అరచేతుల్లో నోటితో వూదుకొంటూ అన్నాడు. పిరంగీ అదే అన్నాడు .....

"ఆశకంతేటి? యివి వూరబెట్టి, ఒలిసీ, ఏట్లపులిమి ఎండబెట్టి ... అన్నీ సేసేసరికి సరిపోద్ది"

మిగతా ముగ్గురూ తలాడించేరు. అందుకు కారణం వాళ్ళ చేతులు సహకరించక పోవడమే. చేలో పడ్డ ఆవును కొట్టాలన్నా చేతులు నొప్పి పుట్టడంతో 'తీసిన జనువులు సరిపోతాయిలే' అని సంతృప్తి పడిపోయేరు. ఒకడు పశువులు కాస్తే మిగతా నలుగురూ తీసిన జనప కట్టల్ని నిలువుగా నిలవేసి కుడ్డీ పెట్టేరు.

దారమ్మట వెళ్ళే చిల్లర నార వ్యాపారస్తుడు తవిటయ్యని చూసి హుషారుగా కేకేసేడు పిరంగి -

"ఔనోయ్ ... నారరేటు ఎలాగుంది? చెప్పేడతనాడు.

"ఒరే పరవానేదురా రేటు బాగుంది. యీనెక్కన మనకి ఐదొందలైనా వత్తాయి". అంచనా వేసి చెప్పేడు పేర్చిన కుడ్డీ చూసి సిమాలు. వాళ్ళ ముఖాలు ఆనందంతో విప్పారిన జనప పూలలా వెలిగి పోయేయి.

"ఒరే రంగోపతీ ... మా అయ్యకి సెప్పేకిమీ ... మనం జనువులు తీసినట్టగ". పిరంగి 'ముందు జాగ్రత్త'గా చెప్పేడు. అయినా వాడికి అనుమానమే. ఎలాగైనా తెలిసిపోతుందని.

"ఎవులూ ఎవులింటి కాడా సెప్పొద్దు. సెప్తే 'సేతి పుళ్ళే' మనకు మిగులు".

"ఔన్రా అంటే ఔన్రా" అని అనుకున్నారు.

సాయంత్రం సాలల్లో పశువులు కట్టేసిన తరువాత ఊరవతల పూలకర్ర చెరువుకి జనపకట్టల్ని భుజాల మీద మోసేరు. తీసిన జనపకట్టలన్నీ చెరువు దగ్గరికి చేర్చాక ఓరోజు యిద్దరు ఆవుల్ని మేపుకు తోలికెళ్తే ముగ్గురు జనపకట్టల్ని మావుగా వేసి దానిపైన పచ్చిక నేలలోంచి పారతో తవ్విన మట్టి పెళ్ళల్ని పేర్చి మావు నీళ్ళలో కొద్దిగా మునిగేటట్లు చేసేరు. ఆ మావు మీద ఎర్రని గుడ్డ ముక్క ఓ కట్టె పుల్లకు దోపి జండాలా వుంచేరు. అది వారి ఆసల్లా రెపరెపలాడుతుంటే గర్వంగా చూసేరు.

"అదరా ఆ తెల్లగుడ్డ ఎరికి పెట్టిన మావు పెద్దింటోర్ది. యిద... యీ పచ్చగుడ్డ ఎరికి పెట్టిన మావు ఎలుగుబంటోడు-రామినాయుడు బావుది ....." యిలా ఏయే గుర్తులు ఎవరెవరి మావులో ... తెలుసుకుని .... తమ మావును గుర్తు పెట్టుకున్నారు.

అంతంత పెద్ద మావుల ప్రక్క ఆనేకి జనప మావు 'ఎత్తరగు మీద మీసాలు మెలేసి కూర్చున్న బుగతబావుముందు చేతులు కట్టుకుని వంగి నిలబడ్డ పాలేరులా వుంది.

ఆ పెద్ద పెద్ద జనప మావులన్నీ పెద్ద పెద్దోళ్ళు దేశ సంపదను వాటాలేసుకుని పోగు పోసుకున్నట్టున్నాయి. ఆ మావుల మీద ఎగురుతున్న రంగు రంగుల గుడ్డలు జండాను చించి ఆ రంగుల్ని పంచుకుని ఎగరేస్తున్నట్టున్నాయి.

పిరంగికి చాలా ఆనందంగా వుంది. గర్వంగానూ వుంది.

ఆ రాత్రి నిద్ర పట్టేదాకా తనకా

చ్చిన సినిమా పాటల్ని గట్టిగా పాడేడు. వాడి నిజమైన ఆనందంలాగా గాలి తుళ్ళి తుళ్ళి ఆడింది. చీకటి కూడా చుక్కల చూపులతో తన సంతోషాన్ని ప్రకటిస్తున్నట్లు ఆహ్లాదకరంగా వుంది.

అమ్మకీ అయ్యకీ తెలీకుండా తాను

కొత్త బట్టలు కుట్టించుకో బోతున్నానన్న ఆనందం వాడిని నిలువనీయడం లేదు. ఆ సంతోషంతో వాడికి నిద్ర పట్టలేదు. చాలా రాత్రి వరకూ.

పాడుతూ పాడుతూ ఎప్పుడో నిద్ర లోకి జారిపోయేడు.

రంగోపతి చలికి వణకుతూ చెరువు లోకి చూసేడు. వాడికి ఎర్రగుడ్డ కనిపించలేదు. నిద్ర కళ్ళకి సరిగా కనిపించ లేదేమోనని కళ్ళు నులుముకుని ఓసారి చూసేడు. అయినా కనిపించలేదు.

కటిక్కర్రలకు నిప్పుపెట్టి వెచ్చగా చలి కాగుతున్న నేస్తాల్ని పిలిచి చెప్పేడు. చలిమంట వదిలి అందరూ చెరువులోకి చూసేరు. నిశితంగా పరిశీలించేరు. వారు పెట్టిన ఎర్రగుడ్డ 'ఎరికె' ఎక్కడా కనిపించ లేదు.

"గుడ్డగాలికెగిరి పోయిందేటో దిగి

* * *

రోజు జనప మావుని చూసి వస్తున్నారు.

మావులోంచి ఒక్కర్ర తీసి నార వలిచి వూరిందో లేదో చూస్తున్నారు. " యింకా వూరవేటి" అని అనుకుంటున్నారు.

"శీతగాలి తగిల్తే జనువులు సరిగ్గా వూరవాసే" అన్నాడు పిరంగి అనుభవం పండిన పెద్దలాగ.


రామినాయుడి మావులోంచి ఓ కర్ర తీసి నార వలిచేరు. తమ మావు ఎప్పటికి వూరుతుందో అంచనా వేసుకున్నారు.

ఆ రోజు రానే వచ్చింది.

ఊరి చివర తొట్టికా లెల్లయ్యు టీ పాకలో పొయ్యి వెలిగించి

మెలకువ వచ్చిన పిరంగి కప్పుకున్న చిరుగుల లుంగీ కొద్దిగా తొలగించి చూసేడు. చీకటి మెల్లగా విడిపోతోంది. పిరంగి కంటి మీద నిద్రలాగే. తమతో పాటు అదే రామ్మందిరం మీద పడుకున్న సాదు ఒకడు ఎప్పుడు లేచేడో తంబురా శృతి చేసి తత్వాలు పాడుతున్నాడు.

జోగులమ్మ నాయురాలింట్లోంచి కవ్వంతో సల్ల తప్పుతున్న సవ్వడి మంద్ర మంద్రంగా వినవస్తోంది.




పిరంగి తటాల్న లేచాడు. లేచి ప్రక్కనే పడుకున్న రంగోపతినీ, బొడ్డుగాడినీ నిద్ర లేపేడు. ముగ్గురూ కళ్ళాన పడుకున్న సిమాలుగానీ బంటిగాడినీ నిద్రలేపేరు. అలాగే అందరూ చెరువుకు చేరుకున్నారు.

అప్పటికే తెల్లగా తెల్లారింది.

ఎవరో యిద్దరు హరిజన పేట ఆడాళ్ళు నార తడపలు నేకి యేరుకుంటున్నారు.

గాలి చల్లగా తెరలు తెరలుగా ఒంటిని తాకుతోంది. నిలువెల్లా వణికిస్తోంది.

సూద్దాం గానీ" అని అనుకుని మొలకు చుట్టుకున్న కోక గుడ్డ విప్పి తలవాగా చుట్టుకుని చెరువులో దిగేడు పిరంగి. చల్లని, అతి చల్లని చెరువు నీటి స్పర్శకి ఒళ్ళు జిల్లుమంది. ఆ శీతాకాలపు ఉదయపు చలిలో, మెడలోతు నీళ్ళలో చెరువంతా గాలించేడు. అందరూ చెరువు నలుమూలలా నీళ్ళలో వెతికేరు.

జనప మావు జాడలేదు.

ఒంటికాలిపై జపం చేస్తున్న కొంగలు వీళ్లు చేస్తున్న పనిని ఓసారి గమనించి మళ్ళీ జపంలో మునిగిపోతున్నాయి.

ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు. ఒక్క క్షణం ఎవరికీ నోటమ్మట మాటరాలేదు. దుఃఖం ముంచుకొచ్చింది. ఏడుపు వుబికుబికి వస్తోంది.

పిరంగి కల కరిగిపోయింది. కలలో కుట్టించుకున్న కొత్త బట్టలు, చిరిగి పేలికలై వాడి చెక్కిలి మీద చారికలై జారిపోయేయి.

"దొంగనంజి కొడుకులు. అడుక్కుతిన్న నంజికొడుకులు మా మావే దొరికిందా. ఆడి కాష్టం మీద కాల్సు కోడానికి.."

"మా కట్టం తిన్న ముష్టోలు .. పుచ్చి పురుగులు కారిపోరా" పుళ్ళైపోయినట్టుగ జనువులు మోసినాం, ఆలమ్మ మొగుడువని ఒలిసేసినారు?

బండ బూతుల ప్రవాహం. పిరంగీ వాడి నేస్తాల తిట్లతో ఆ పరిసరాలు మార్మోగి పోయేయి. చెరువు మీంచి తేలివచ్చే గాలి జనువులు వూరుతున్న వాసనతో పాటు కుర్రాళ్ళ తిట్లనీ, వాళ్ళ వేదననీ దిక్కులకు మోసుకుపోతోంది.

అప్పటికి బారెడు పొద్దెక్కింది.

జనువులొలుపులోళ్ళు ఒక్కొక్కరే చేరుకుంటున్నారక్కడికి. అందరూ 'అయ్యో పాపం' అన్నారు 'గుంటలు వుసూరమంతే ఆలేటి జయమౌతారు' అని శాపనార్థాలు పెట్టేరు.

పిరంగి గొంతు పిరంగిలాగే మోగింది. తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టేడు. తిట్టితిట్టి అలిసిపోయేడు. అలిసినా తిడుతూనే వున్నాడు. తిడుతున్న కొద్దీ వాడికోపం పెరిగిపోతూనే వుంది. బాగా పొద్దెక్కింది. వారిలో కొంచెం పెద్దవాడైనా సిమాలు అన్నాడు.

"పదండ్రా .... యిక్కడేటి సేత్తాం. ఎంత తిట్టినా జనువులు దొరకవు. సల్లం దులేలయ్యింది. బక్కలిప్పపోతే అదొక తంటా."

ఏడుస్తూ తిట్టుకుంటూ వూరివేపు కదిలిపోయేరు భారంగా అడుగులు వేస్తూ.

వారం గడిచిపోయింది.

దీపావళి దాటిపోయింది.

నాయుళ్ళ వీధుల్లో టపాసులు పేల్తుంటే పిరంగి దూరం నుండి చూస్తూ అలా నిలబడి పోయేడు. ఆ మరుసటి రోజు

నార తడపలకి బెల్లం అమ్ముకునే గుంపడు చెప్పేడు.

"ఒరే పిరంగీ. రామినాయుడు బాపుగారి రైతు సీతయ్యనేడా ఆడు యిద ఈ జనపనార తోటి నా దగ్గిట బెల్లం కొన్నాడ్రా. యిది నేకే జనపనారే" అని.

రామినాయుడి పాలేర్లూ రామినాయుడు లాంటి వాళ్ళే. పెద్ద మోతుబరిరైతు కాడ పాలేర్లమని గొప్ప గర్ర ఆలకి. ఎవులూ యేటీ సెయ్యనేరనీ, సేసినా బుగత సూసుకుంతాడనీ దీమా ... నిజమే అయ్యుంతాది. యిది ఆలపనే అనుకున్నాడు పిరంగి. అయినా ఏం చెయ్యాలో ... ఎలా అడగాలో తెలీని సందిగ్దంలో పడిపోయేరు వాళ్ళు. " అడిగిద్దుమా' అనుకున్నారు. 'ఏదినికరమో తెలీకుంట అడిగితే ఆ తరువాత అదొక బాధ..' అని సందేహించేరు. ఈ విషయం అందరికి తెలిసింది. పిరంగి తండ్రి ఆదియ్యకి తెల్సింది.



"పేటోలందరు సెవటలు గక్కి పొగులు రాత్రి అనకుంట కట్టబడితే ఆ బావుగాదిలు నింపుకుంతన్నాడుగాడా. ఆ తిపిరీ పొలాలన్నీ ఎవులివి? మన పేటోలివే; యిప్పుడైదు, అప్పుడు పది యెరేసి ఆ నుడి ముక్కలు కలుపుకున్నాడు. యింకా సాలక సాకలోడి పేర్నా మంగలోడి పేర్నా ఎక్కడలేని మెరకలూ వరకట్టెత్తండు. యివన్నీ పొల్నాయి గాదు యిప్పుడీగుంటలు కట్టబడి వూరేసుకున్న జనువులు ఒలిపించీసినాడు"

(నంజి కొడుకుల్లారా).... "మాకు తెలీకుంట ఎవుడు మీకు సెయ్యమన్నాడ్రా ఆ పని. మీకు మీరే పెద్ద మొనగాలై పోనారేటి" అని ఒకటి తిట్టి రెండు కొట్టేడు. ఆ మరచటి రోజు అసలు విషయం తెల్సింది రూఢిగా. రామినాయుడి పాలేర్లే ఆ పని చేసేరని. రామినాయుడి ప్రోత్సాహంతోనే ఆపని చేసేరని.

పిరంగి కోపం కట్టలు తెంచుకుంది.

"ఎలుగు బంటి నంజికొడుకు. పెద్ద మనిషిగావాల" అని పల్లు పటపట కొరికేడు. అయినా అశక్తత ఆగని వుక్రోషం.

"ఒరే పెద్ద మనుసులుకాడ తగువు పెడితే"

"ఒరే పల్లకోరా మన పక్క తగువు సెప్పడానికి ఎవుడొత్తాడ్రా నీ యెర్రిగాని. బుగతా పాలేర్లైనా ఆలూ ఆలూ ఒక కుల పోలు ఆలందరూ ఒకటే"

"ఇలగెందరి సొమ్ము పడీసుకుంతారో"

తమ బాధను వెళ్ళగక్కుకున్నారు. నిరుత్సాహపడిపోయేరు. అప్పుడొచ్చేడు ఆదియ్య. బాగా మందుమీదున్నాడు. వస్తూనే అన్నాడు.

"అలగ్గాపోతే ఎలాగ పెద్దోడైపోనాడ్రా. తమ్ముడు సచ్చిపోతే జబ్బు మరదల్ని కన్నోరింటికి తగిలీసి ఇల్లూ పొల్లూ నాక్కున్నాడు. భూమీ పుట్రా కలుపుకున్నాడు. ఎన్ని గెడ్డలు కలప్పోతే పెద్దేరయ్యింది.

పేటోలందరు సెవటలు గక్కి పొగులు రాత్రి అనకుంట కట్టబడితే ఆ బావుగాదిలు నింపుకుంతన్నాడుగాడా. ఆ తిపిరీ పొలాలన్నీ ఎవులివి? మన పేటోలివే, యిప్పుడైదు, అప్పుడు పది యెరేసి ఆ నుడిముక్కలు కలుపుకున్నాడు. యింకా సాలక సాకలోడి పేర్నా మంగలోడి పేర్నా ఎక్కడలేని మెరకలూ వరకట్టెత్తండు. యివన్నీ పొల్నాయి గాదు. యిప్పుడీ గుంటలు కట్టబడి వూరేసుకున్న జనువులు ఒలిపించీసినాడు". /

ఆదియ్య ఆవేశంతో వూగిపోయేడు. ఆదియ్య కేకలకు పేటంతా అక్కడికి చేరింది. సమావేశం లాంటిదే జరిగింది.

"ఐతేట్రా మనమేటి సెయ్యగలంరా" నిరుత్సాహంగా అన్నాడొకడు.

"ఇదేమన్నేయం రా"......

"అతగాడేటి సేసేడు? ఆల పాలేర్లుగానీ" ఎవరో రామినాయుడి వేపు మాటాడేడు.

"ఓరె పల్లకోరా యిచ్చకాల బుచ్చియ్యా. పాలేర్లు సేసినా సేయించే దెవులు ఆ రామినాయుడు కాదూ?"

"సేయించడానికి దొరక్క దొరక్క గుంటలే దొరికినారా"

"నక్కకే పీనుగైతేటి పీక్కుతిండాకి. ఆడికి గుంటలేటి, పెద్దోలేటి?"

"పాపం పిక్కురోలు నానా యాతన పడి నేకి జనువులు తీసుకుంతే ఆడి యదాన పడీసుకుంతాడా. ఆడికో పాం బొడా, ఆడినెత్తిమీద నెత్తల్లేపా," తిట్లందుకుంది సిమాలు తల్లి.

జరిగిందానికి పేటంతా బాధపడ్డారు.

సిమాలు గాడన్నాడు వుక్రోషంగా. "ఆ ఎలుగు బంటోడి యేటోర బందమడి బాగ పండింది. అందల ఒక్కలొాదిలిత్తే సరి".

"సర్నేరా.... అందరం అనుకోని యేదో సేద్దుంగాని. దుడ్డనగానే బుర్రబద్దలు కొట్టీడిమేనా, కసింత నిదానంగ ఆలోసించాల దేనికైనా సరైనోలి సలహా తీసుకొని పన్లు సక్క బెట్టుకోవాల.. పదండి... పదండి. సంగోర్రాత్రయి పోయింది." అందర్ని లేవమన్నట్టు తనూలేచి పోయేడు ఆ పేటకు పెద్ద దిక్కులాంటి ఓ ముసిలోడు.

అందరూ లేచారు. ఆదియ్య విరుసుగా లేచేడు. ఏదో గొణుక్కుంటూ వెళ్ళిపోయేడు. తమ కసితీరె నిర్నయమేదో తీసుకుంటారని సంబర పడిన గుంటలు అందరూ అలా లేచి పోవడంతో అసంతృప్తితో అక్కడి నుంచి కదిలేరు.

చిక్కని చీకటి చుట్టూ కమ్ముకుంది.

అధ్యక్షుడు లేని సమావేశం అస్పష్ట నిర్ణయాలు తీసుకుంటున్న సభ్యుల్లా, చుక్కలు పారమేఘాల తెరల వెనక మినుకు మినుకు మంటున్నాయి. కునుకులోకి జారుతున్న పేటను స్పృశిస్తూ గాలి మత్తుగా జోగుతోంది.

* * *

పొలాల్లో పన్లు చేస్తున్న వాళ్ళకి చద్దన్నాలు తీసుకెళ్తున్న వేళ.

రామ్మందిరం దగ్గర. గోలగా వుంది. రామ్మందిరం అరుగుమీద నిలబడి రామినాయుడు మహాకోపంతో తిడుతున్నాడు. నల్లటి ముఖంలో, కళ్ళు 'ఎండలో ఎర్ర జనప కాయల్లా' మెరుస్తున్నాయి.

పిరంగీ వాడి నేస్తాలు ఏడుస్తూ వెక్కిళ్ళు పెడుతూ తలవంచుకుని కాలితో నేలలో గీతలు గీస్తున్నారు. వారి ఒంటిమీద తట్లు తేలి వున్నాయి.

"పుట్టిడితనాల మడి. ఒక్క ఎన్నులేకుంట నున్నగా కమ్మించీసినారు. ఆలకేటి పోయికాలం పట్టుకుందో. దగ్గిరుండి కోరి మేపించీసినారు. వూరోల యవసాయాల మీద పడితే ఎవులు పల్లకుంతారు. ఆడా.


4-A

ఆ ఎర్రజిరబిల గుంటడు. ఆడు సేసినాడట యిదంతా. ఆల యవసాయమైతే అలగే సేత్తాడా. సేనిసూత్తే కళ్ళంట రత్తం బడతంది."

"ఇంతకీ ఎవులు సేసేరా పని"

"ఎవులేటి అరా ... అలే ... ఆసూపుసూడు దొంగ కళ్ళెట్టుకోని" కోపంతో చెయ్యెత్తేడు ఓ కుర్రాడ్ని కొట్టడానికి.

"ఈలకిలగ్గాదు. పోలీసు రిపోర్టిత్తేసరి. మరెప్పుడిలాంటి యెదవపని సెయ్యరు." ఎవరో ఎగదోసేరు.

పోలీసులనగానే గుంటలు బావురుమన్నారు. పిరంగి వుక్రోషంతో అన్నాడు ఏడుస్తూనే.

"మామ కట్టుబడి తీసి వూరేసిన జనువులు ఒలిసిస్తే యే నంజికొడుకూ కిక్కుమన్నేదు. యిప్పుడందరూ సెప్పీసినోలే. "

అది విన్న రామినాయుడు సర్రున లేచేడు.

"ఒరే ఆ జనువులైనా ఎవులివిరా! నా గుడ్డిమీదవి. నా రైతులు ఒలుసుకున్నారు. యింకా మాట్లాడితే ఆ జనువులు మీరు దొంగలాడి, అదేట్రా అనడిగితే యిదిగీపని సేస్సేరనీ రిపోర్టిత్తాన్రా." అని విసురుగా వెళ్ళిపోయేడు. వెళ్ళినవాడు అన్నంత పని చేసేడు.

* * *

తమ పేట గుంటల్ని పోలీసులొచ్చి పోలీస్టేషన్‌కి తీసుకుపోవడంతో హరిజన పేటంతా అలజడి పెరిగింది. పశువుల కుర్రాళ్ళ సంబందీకుల ఏడ్పులతో. పేట యువకుల్లో ఆవేశం పొంగింది. వారికేం చెయ్యాలో బోధపడక మౌనంగా వుండిపోయారు కొంతసేపు ఆవేశంతో కేకలేసాక.

ఒక మహాసంగ్రామానికి ముందు సైనిక శిబిరాల్లోని నిశ్శబ్ద గంభీరం చోటు చేసుకుందక్కడ.

నాయుళ్ళ వీధికీ హరిజన పేటకీ నడుమ ఓ అగ్ని పర్వతం మౌనంగా నిల్చున్నట్టుంది.

ఆ రాత్రి

పేట జనం పెద్దా చిన్నా అనకుండా అంతా ఓ చోట చేరేరు. జరగాల్సిన దానికోసం సమాలోచన చేసేరు.

అప్పుడన్నాడో కుర్రాడు.

'ఇలగ మనం మాటల్తో ఒగ్గితే నాబం నేదు. మన సంగతేటో ఆలకి తెలాల. మన తఢాకా చూపించాల'

"ఈడొకడ్రా. ఎప్పుడూ ఎవుడ్ని తందుమా, ఎవుడ్ని కొడుదుమా అనే సూత్తాడు. వుడుకు జుర్రతానంతాడు. రక్త బిగువు మీదనున్నాడు గదా," ఓ ముసిలోడు మందలింపుగా అన్నాడు.

"నా మాట వింటారా" పట్నంలో కాలేజీలో చదువుతున్న కుర్రాడన్నాడు.

అంతా ఆ కుర్రాడి వేపు చూసేరు. మళ్ళీ అన్నాడా కుర్రాడు.

"తెల్లారితే నాగుల చవితి. మన పేటోలు ఎవరూ బుగతల ఇళ్ళకి పనులకి వెళ్ళకూడదు"

అంతా ఆశ్చర్యంగా చూసేరు. 'యిదేమ్మాట' అన్నట్టు.

"మనం పన్లోకెళ్ళకపోతే వాళ్ళింట్లో పొయ్యెత్తరదు, ఎసర మరగదు. టీ నీళ్ళకి కూడా దిక్కుండదు. మన ఆడోళ్ళు కంపచీపురు పట్టుకోపోతే ఆల సాలలు పేడ కంపు కొట్టాల్సిందే. మన గుంటలు బక్కలిప్పప్పోతే కట్టు కొయ్యల్దగ్గిర గింజుకోవల్సిందే. మనతో రాజీకి వచ్చేదాకా. ఎవ్వరూ పనుల్లోకి వెళ్ళం." చెప్పడం ఆపి అందరి వేపు చూసేడు కుర్రాడు.

"పనుల్లోకెల్లప్పోతే బత్తింగింజల మాటో" ఒకరి సందేహం.

"అదే నెను చెప్పబోతుంది. 'కోటిపాం'కాడ రెండో రైల్వేలైను పనౌతుంది. ఆ పని కెళ్దాం. అక్కడెలాగూ లేబర్ అవసరం వుంది. యిలా చేస్తే తప్ప రేపెప్పుడూ మళ్ళీ మనమీద వాళ్ళ జులుం చూపించలేరు"

"ఇదేదే బాగున్నట్టుందిరోయ్" అన్నాడొకడు.

"అవున్రా" అన్నాడో పశువుల కుర్రాడు నవ్వుతూ.

అందరూ అదే అన్నారు 'ఎవరూ బుగతల పనుల్లోకి వెళ్ళకూడదని'

* * *

నాయుళ్ళ వీధుల్లో నాగుల చవితి సరదా లేదు.

నాగావళి నది నీటి చుక్కతో నాయుళ్ళ నాలుకలు తడవలేదు, ఎప్పుడూ నీళ్ళకుండ నెత్తినెట్టని నాయుడోళ్ళ కోడళ్ళు నాగావళి వేపు నీళ్ళ కుండలతో నడిచేరు.

వూపిరాడని జబ్బు మనిషిలా విలవిలలాడింది వూరు.

మూడు రోజుల యాతన తరువాత నాయుళ్ళ పేట పెద్దలకు కబురు చేసేరు. అందరూ రామ్మందిరం మీద సమావేశమయ్యేరు. వాదోపవాదాలయ్యేయి. పాత తగువులు గుర్తుకొచ్చేయి. మనసుల్లో మగ్గిపోతున్న అభిప్రాయాలు బయట పడ్డాయి. తర్జన భర్జనల తరువాత తప్పు ఒప్పుకున్నాడు రామినాయుడు. వెనక్కి తీసుకోలేని మాటలకీ, తిరిగి తీసిలోలేని దెబ్బలకీ బదులుగా, తన పాలేర్లు ఒలిచిన నేకి జనువులకు రేటు కట్టి యిరువర్గాల పెద్దలు సూచించిన సొమ్ము అందరి ముందు, సొమ్ము గుంటలకి సమర్పించుకున్నాడు.

పాలేర్లు తిరిగి పనుల్లోకి వెళ్ళడానికి ఒప్పుకున్నారు.

* * *

గమడ సంత.

"ఒరే పిరంగీ నీ పువ్వుల సొక్కా బాగుందిరా" సిమాలు పిరంగి కొన్న కొత్త చొక్కాను చూసి అన్నాడు.

"నీ గీతల బుష్కోటో మరి" అన్నాడు పిరంగి

నేస్తాలైదుగురు సరదా తీరేదాకా సంతలో తిరిగేరు.

కొత్త బట్టలు చూసుకుని మురిసిపోయేరు. సాయంత్రమయ్యేదాకా సంతను చుట్టుబెట్టి. కొమరాడ టూరింగ్ టాకీస్ వేపు పరుగుతీసేరు. చేతుల్లో కొత్త బట్టల మైకాసంచులు వూపుకుంటూ. వారి వెంట సాయంకాలపు చల్లగాలి అల్లరిగా ఆనందంగా అలలు అలలుగా, పాటలా తేలియాడింది. బాల్యపు చెమట చుక్కల పరిమళాల్ని దిక్కులకు పంచిపెట్టి పరవశించింది.

సినీరంగంలో బిజీగా ఉంటున్నా ఆరుద్ర ఎలాగో తీరిక చేసుకొని అనేక కావ్యాలు వ్రాస్తూనే ఉండేవాడు.. అలా రాసిందే "సినీవాలి" గంభీరమైన రచన అది. ఆరుద్ర ఓసారి పాతపుస్తకాలు అమ్మే కొట్లోకి వెళ్లి ఏవేవో పుస్తకాలకోసం తిరగేస్తుంటే ఆ కట్టల్లో ఓ పాత 'సినీవాలి' కాపీ దొరికింది. దాని మూడవ పేజీలో 'మిత్రుడు చలానికి- అభినందనలతో.... ఆరుద్ర' అని తన సంతకం వుంది. వెంటనే ఆ కాపీని ఆరుద్ర కొని ఆ కాయితం చివర్న 'మిత్రుడు చలానికి సరికొత్త అభినందనలతో- ఆరుద్ర' అని సంతకం పెట్టి తారీఖు వేసి చలానికి తిరిగి పోస్ట్ చేశాడు. -మేడిశెట్టి

---

* మావయ్యా కొత్త కథ రాసేవా అని అడిగి (యీా) కొత్త కథ చదవకుండానే అతి చిన్న వయసులోనే తిరిగి రాని లోకాలకి మరలిపోయిన "రామలక్ష్మి" స్మృతికి......